నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

● నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, మే 24: జిల్లాలో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సిక్తాపట్నాయక్ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్‌లో నకిలీ విత్తనాల నియంత్రణపై టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో జాయింట్ యాక్షన్ కమిటీ కలిసి చర్యలు తీసుకుంటుందన్నారు. ఏవోలు విత్తన దుకాణాలపై నిరంతరం తనిఖీ చేయాలన్నారు. డీలర్లు ఫేక్, లూస్ విత్తనాలు అమ్మితే ఏవోలు తప్పనిసరిగ్గా కేసులు నమోదు చేయాలన్నారు. డీఎస్పీ లింగయ్య మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్మితే పీడీఎఫ్ కేసులు నమోదు చేస్తామన్నారు. 2024లో నకిలీ విత్తనాల మీద 8మందిపై పీడీఎఫ్ కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. పీడీ యాక్ట్ నమోదు చేస్తే ఏడాది పాటు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందన్నారు. సీడ్ డీలర్లు సహకరించి నకిలీ విత్తనాల నిరోధానికి కృషి చేయాలన్నారు. ఏడీఏ జాన్సు ధాకర్ మాట్లాడుతూ.. జిల్లాలో సీడ్ వ్యాపారులు సహకరించి నకిలీ విత్తనాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

మైనార్టీ విద్యపై ప్రత్యేక దృష్టి

ప్రభుత్వం మైనార్టీ విద్యపై దృష్టిసారించి అన్ని సదుపాయాలు కల్పించిందని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో మైనార్టీ విద్యాల యాల అడ్మిషన్ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మైనార్టీ అధికారి రషీద్, పాఠశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు. అదేవిధంగా ఆదివారం జరిగే గ్రామపాలన అధికారి పరీక్ష నిర్వహణపై హైదరాబాద్ నుంచి వీసీ ద్వారా సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ సిక్తాపట్నాయక్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఏవో జయసుధ పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి గొప్పది

● మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పూజలు చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హన్వాడ, మే 24: తెలంగాణ సంస్కృతి సంప్రదాయలు చాలా గొప్పదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని బుద్దారంలో బొడ్రాయి, గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో మాజీ మంత్రి పాల్గొని బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. బొడ్రాయి పండుగకు వివిధ ప్రాంతాల నుంచి ఆడపడుచులు గ్రామాలకు రావడంతో ఎంతో కళకళలాడుతూ తలుస్తున్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సకాలంలో కురిసి పాడి పంటలు పుష్కలంగా పండాలని గ్రామ దేవతలను మొక్కుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్ మాజీ జెడ్పీటీసీ నరేందర్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య, మాజీ సర్పంచ్ చెన్నయ్య, నాయకులు జంబులయ్య, శ్రీనివాసులు, బసిరెడ్డి, హరిచందర్, యాదయ్య, రవి, తేజ, మాధవులు పాల్గొన్నారు.

భూ సేకరణ పనులు పూర్తి చేయాలి

మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రవినాయక్

నారాయణపేట టౌన్, మే 24: జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాస పనులు వేగవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి రవినాయక్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సిక్తాపట్నాయక్‌తో కలిసి ఎత్తిపోతల భూసేకరణపై సమీక్షించారు. జిల్లాలోని ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందేవిధంగా భూసేకరణ చేయాలన్నారు. ప్రాజెక్టులకు కృష్ణా జలాలను విని యోగించడంతో జిల్లా సస్యశ్యామలం అవుతుందన్నారు. పేట-కొడంగల్ ఎత్తిపోతల భూ సేకరణపై మాట్లాడుతూ.. జిల్లాలో 21 గ్రామాల్లో భూ సేకరణ జరుగగా.. మక్తల్‌లో 115.38, ఊట్కూర్‌లో 23,416, పేటలో 94.33, దామరగిద్దలో 76.35 ఎకరాల్లో ప్రోగ్రెస్ ఉందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, సీఈ రమణారెడ్డి, ఎస్ఈ శ్రీధర్ పాల్గొన్నారు.

డీవీటీ రోగికి తప్పిన ప్రాణాపాయం

● వాస్కులర్ సర్జరీ చేసిన యశోద వైద్యబృందం
● ప్రాణాలు కాపాడిన వైద్యులకు బాధితుడు కృష్ణారెడ్డి కృతజ్ఞతలు

వివరాలు వెల్లడిస్తున్న వాస్కులర్ సర్జన్ రంజిత్‌కుమార్

మహబూబ్‌నగర్, మే 24: వాస్కులర్ సర్జరీతో అత్యవసర పరిస్థితుల్లో డీవీటీ రోగికి అరుదైన శస్త్రచికిత్స చేసి ప్రాణాలను కాపాడినట్లు యశోదా హాస్పిటల్స్ ప్రముఖ వాస్కులర్, ఎండో వాస్కులర్ సర్జన్ రంజిత్ కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన శస్త్రచికిత్స వివరాలు వెల్లడించారు. శరీరంలో లోతైన నరాల్లో రక్తం గడ్డకట్టినప్పుడు డీప్ వెయిన్ థ్రోంబోసిస్ (డీవీటీ) వస్తుందన్నారు. దీనివల్ల కాళ్ల వాపులు, నొప్పి పుడుతుందన్నారు. కొన్ని సందర్భాల్లో ప్రాణాంతకంగా మారవచ్చని తెలిపారు. జిల్లాకేంద్రానికి చెందిన గుమ్మల కృష్ణారెడ్డి డీవీటీ లక్షణాలతో బాధపడుతూ యశోద వైద్యులను సంప్రదించాడు. రోగికి అన్ని పరీక్షలు చేసి డివిటీతోపాటు సెల్యూలైటిస్, సెప్సిస్ కారణంగా మల్టీ ఆర్గాన్ డిస్ఫంక్షన్ ఉన్నట్లు నిర్ధారించామన్నారు. ప్లాస్టిక్ సర్జరీ బృందం సహకారంతో వెంటనే శస్త్రచికిత్స నిర్వహించి విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ఆపరేషన్ అనంతరం రోగి నడవడంతోపాటు సొంత పనులు చూసుకుంటున్నట్లు తెలిపారు. అరుదైన చికిత్స చేసి ప్రాణాలను కాపాడిన యశోద దవాఖాన వైద్యులకు కృష్ణారెడ్డి అభినందనలు తెలిపారు. సమావేశంలో దవాఖాన డైరెక్టర్ పవన్, యూనిట్ హెడ్ శ్రీనివాస్‌రెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్, వాసుకిరణ్‌రెడ్డి, పీఆర్వో రామాంజనేయులు గౌడ్‌పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT JADCHERLA
O.S. NO. 15 OF 2025
Between:
1) Pasumarthi Srinivas Rao S/o. Late Hanumantha Rao, Aged about 62 years, Occ. Retd. Govt. Employee.
2) Pasumarthi N.V.L. Kishore S/o. P. Srinivas Rao Aged about 33 years, Occ. Pvt. Employee
3) Pasumarthi Raghava Rao S/o. P. Srinivas Rao Aged about 32 years, Occ. Pvt. Employee
All R/o. H.No. 2-11-116, Srinagar Colony, Uppal-39, Medchel-Malkajgiri District ... Plaintiffs
And
1) The Tahsildar, Midjil Mandal, Mahabubnagar District
2) All concerned ...Respondents
NOTICE
Take notice that the above Plaintiffs filed the above suit for declaration, declaring the plaintiffs as legal heirs of the Deceased **Pasumarti Narmada,** it is posted on **13-06-2025** for appearance of any person interested to oppose either in person or through counsel duly instructed, in case failed to appear before this Hon'ble Court on **13-06-2025 at 10:30 AM** the suit will be decided on merits.
SUIT SCHEDULE PROPERTY
Open plot No. 13, admeasuring 200 Sq. Yards equivalent to 167.22 Sq. Mtrs. in Sy. No. 201, 205, 206 situated at Mallapuram Village H/o. Kothur within the Gram Panchayat limits of Mallapuram, Midjil Mandal, Mahabubnagar District.
Bounded by: East: Plot No. 18, **West :** Road, **North :** Plot No. 12, **South :** Plot No. 14.
//By the order of Hon'ble Court//
N. SRINIVASA RAO, B. PURUSHOTHAM RAO, S. PRASHANTH, Advocates, Jadcherla, Hyderabad.
Cell: 9440981076, 9848225908

షీ టీంకు సమాచారమివ్వాలి

నారాయణపేట, మే 24: మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైతే షీ టీంకు సమాచారం ఇవ్వాలని షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య అన్నారు. శనివారం పట్టణంలోని సాయి జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, బ్లాక్ మెయిలింగ్, వ్రాంగ్ కాల్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు అండగా షీ టీం ఉంటుందన్నారు. వేధింపులకు గురైతే షీ టీం నెంబర్ 8712670398కు కాల్ చేసి సమస్య చెప్పవచ్చన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేశామని, ఒంటరి మహిళలు వేధింపులకు గురైతే, బాల్య వివాహాలు జరిగినా సమాచారం అందిస్తే భరోసా సెంటర్‌లో వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో షీ టీం పోలీసులు జ్యోతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

కోయిల్‌సాగర్ ఎడమకాల్వ పరిశీలన

రైతు పొలంలో పూడ్చిన కాల్వలను పరిశీలిస్తున్న అధికారులు

దేవరకద్ర, మే 24: మండలంలోని వివిధ గ్రామాల్లోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టు ఎడమ కాల్వను మహబూబ్‌నగర్ ఆర్డీవో అనిల్‌కుమార్ తాసీల్దార్ కృష్ణయ్య, ఇరిగేషన్ డీఈ చందుతో కలిసి శనివారం పరిశీలించారు. మండలంలోని దేవరకద్ర, డోకూర్, గోపన్‌పల్లిలోని రైతుల వ్యవసాయ పొలాల్లో ప్రాజెక్టు ఎడమ కాల్వను తీశారు. దీంతో రైతులకు ఇప్పటివరకు కాల్వ డబ్బులు ప్రభుత్వం నుంచి రాకపోవడంతో ఆగ్రహించి కాల్వను పూడ్చి వేశారు. రైతులు కాల్వలను పూడ్చివేయడంతో మిగతా రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అధికారులు రైతులు పూడ్చిన కాల్వను పరిశీలించి జిల్లా ఉన్న తాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు తాసీల్దార్ తెలిపారు.

రేషన్ డీలర్‌పై కేసునమోదు

మద్దూర్, మే 24 : రేషన్ డీలర్ అక్రమంగా బియ్యం పట్టుబడి కేసునమోదైన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. మండలంలోని శనివారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీల్లో భాగంగా పెదిరిపహాడ్ గ్రామంలోని షాప్‌నెంబర్ 4605037 129 క్వింటాళ్లకు 136 క్వింటాళ్ల బియ్యం అధికంగా ఉండడంతో డీలర్ నాగేశ్వర్ రెడ్డిపై డీటీ అనంద్‌కుమార్ కేసున మోదు చేశారు. దీంతో అప్పటివరకు రేణివట్ల షాప్‌నెంబర్ 4605021 హన్మంతుకు అప్పజెప్పారని ఆయన తెలిపారు.

ప్రతిఒక్కరితో మర్యాదగా ఉండాలి

● డీసీఆర్‌బీ ఎస్సై సునీత

శిక్షణలో మాట్లాడుతున్న ఎస్సై సునీత

నారాయణపేట, మే 24: పోలీస్ స్టేషన్‌కు వివిధ రకాల అభ్యర్థనలు, ఫిర్యాదులు, సమాచారం, సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని డీసీఆర్‌బీ ఎస్సై సునీత పేర్కొన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలోని ఈ లర్నింగ్ సెంటర్‌లో జిల్లాలోని పోలీస్‌స్టేషన్‌లలో విధులు నిర్వహించే రిసెప్షన్ అధికారులకు ఒక రోజు శిక్షణ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరుగుతుందన్న నమ్మకం, భరోసా, భద్రత స్టేషన్‌కు వచ్చే వారికి కల్పించాలన్నారు. ఫిర్యాదు తీసుకున్న వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, రసీదు తప్పనిసరిగ్గా ఇవ్వాలన్నారు. పెండింగ్ ఫిర్యాదుపై సమాచారం ఫోన్‌లో తెలపాలన్నారు. కార్యక్రమంలో ఐటీ కోర్ టీం శ్రీనివాసులు, శ్రీజ, మహేశ్ పాల్గొన్నారు.

శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి

నారాయణపేట రూరల్, మే 24 : రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలని శాస్త్రవేత్తలు కోరారు. శనివారం మండలంలోని సింగారం గ్రామ రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో డాక్టర్ పరిమళకుమార్, డాక్టర్ జేడీ సరిత పాల్గొని రైతులకు పంటల సాగు దిగుబడులపై తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం డీఏవో జాన్‌సు ధాకర్ మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలపై రశీదులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వీఏఎస్ ఆచార్య, ఏవో బాలదినకర్, ఏఈవోలు అనిల్‌కుమార్, సుధాకర్, ప్రకాష్‌తోపాటు 60 మంది రైతులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై జాగ్రత్తగా ఉండాలి

● పాలమూరు ఎస్పీ జానకి

ఎస్సైతో మాట్లాడుతున్న ఎస్పీ జానకి

దేవరకద్ర, మే 24: గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు ప్రతి ఒక్కరూ నకిలీ విత్తనాలపై జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ జానకి సూచించారు. శనివారం దేవరకద్ర పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో క్రైం వివరాలు తదితర అంశాలపై ఎస్సై నాగన్నను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో దొంగతనాలు జరుగకుండా సిబ్బంది రాత్రిళ్లు పెట్రోలింగ్ చేయాలని సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమవుతున్న సందర్భంగా రైతులు విత్తనాలు కొను గోలు చేసేసమయంలో ప్రభుత్వ అనుమతితో విక్రయిస్తున్న ఫర్టిలైజర్ దుకాణంలో కొను గోలు చేసి రశీదు పొందాలన్నారు. రైతులను మోసం చేసేందుకు గ్రామాల్లో నకిలీ విత్తనాలు విక్రయించే వారి వద్ద కొను గోలు చేయరాదన్నారు. ఎవరైనా గ్రామంలో విత్తనాలు విక్రయించేందుకు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మండలంలోని వివిధ ఫర్టిలైజర్ షాపులను వ్యవసాయాధికారులతో కలిసి పోలీసులు తనిఖీలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం దేవరకద్ర రైల్వేస్టేషన్‌ను పరిశీలించి ఎస్సైకి సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సై నాగన్న, సిబ్బంది ఉన్నారు.

పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

వీసీలో కలెక్టర్ విజయేందిరబోయి, అదనపు కలెక్టర్ మోహన్‌రావు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మే 24: గ్రామపాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని భూ పరిపాలన శాఖ ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులకు సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 25న ఆదివారం ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహ్నం 1:30గంటల వరకు జరిగే పరీక్షకు జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. పరీక్ష ప్రారంభానికి గంట ముందుగానే అభ్యర్థులను హాల్‌లోకి అనుమతిస్తారని, ఉదయం 10గంటల తర్వాత అభ్యర్థులకు హాల్‌లోకి అనుమతి లేదని పేర్కొన్నారు. నిమిషం నిబంధన అమలులో ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రంలోకి అనుమతించేది లేదన్నారు. ఇన్విజిలేటర్లు, సంబంధిత అధికారులు చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్ మోహన్ రావు, ఆర్డీవో నవీన్, చీఫ్ సూపరింటెండెంట్ మహమ్మద్ అహ్మద్, కలెక్టరేట్ ఏవో శంకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

హన్వాడ: ప్రొసీడింగ్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం

హన్వాడ, మే 24: మండలంలోని నాయినోనిపల్లి, సల్లోనిపల్లి, హన్వాడ, పల్లె మోతికాలనీలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం హన్వాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్క లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఏటా నియోజకర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని తెలిపారు. మంజూరైన ప్రతి ఒక్కరూ ఇల్లు కట్టుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్‌లను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే బుద్దారంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అనితా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మహేందర్, నాయకులు ఎన్‌పీ వెంకటేశ్, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి అండగా..

మహబూబ్‌నగర్, మే 24: అనారోగ్యంతో మృతిచెందిన సిటీ ఇండియా ఛానెల్ కెమారా మెన్ తోహిద్ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. జర్నలిస్టు తోహిద్ శనివారం ఉదయం ఆకాల మరణంపై ప్రెస్‌క్లబ్ సభ్యులతో కలిసి తీవ్ర సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మే 24: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న 76మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే యెన్నం చెక్కులను పంపిణీ చేశారు. అంతకుముందు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆర్పీలకు కంప్యూటర్ శిక్షణను ప్రారంభించారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం

● జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జడ్చర్లటౌన్, మే 24: అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని 2, 20వ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. 167వ జాతీయ రహదారి విస్తరణ పనుల నేపథ్యంలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు పరిహారం ఇప్పించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. బాధితులందరూ పరిహారం కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. ఇతర ప్రాంతాల్లో హైవే బాధితులకు పరిహారం ఇచ్చిన కేంద్రం జడ్చర్లలో మాత్రం ఇవ్వలేదన్నారు. జాతీయ రహదారుల శాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధితులకు పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు మీనాజ్, వెంకటేశం, నిత్యానందం, మాలిక్‌షా తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్షం నాయకుల వినతి

జడ్చర్ల మున్సిపాలిటీలోని పాతబజార్ ప్రాంతానికి ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాల రాకపోకలు జరిగేలా 167 జాతీయ రహదారి విస్తరణ పనులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిలపక్ష నాయకులు శనివారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డిని కలసి వినతిపత్రం ఇచ్చారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ ఎవరికీ నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అంతకుముందు అఖిలపక్షం నాయకులు స్థానిక గౌడ పంక్షన్‌హాల్‌లో సమావేశమై పాత బజార్‌కు రహదారి సదుపాయం కల్పించేందుకు తీసుకోవాల్సిన భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు సీతారాం, మురళి, రామ్మోహన్, సాహిరెడ్డి, బాలవర్ధన్‌గౌడ్, రంజిత్‌బాబు, అమర్‌నాథ్‌గౌడ్, అనిల్, సత్యం, కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, ఉమాశంకర్ గౌడ్, నందకిశోర్‌గౌడ్, రఘురాంగౌడ్, వెంకటేశ్, మీనాజ్, నర్సింహా, కృష్ణయ్య, బాలకృష్ణ, వెంకటేశ్, శ్రీను, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి..

● ఇద్దరు యువకులకు గాయాలు
● చికిత్స పొందుతూ ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

జడ్చర్లటౌన్, మే 24: బైక్ అదుపు తప్పి ఇద్దరు యువకులకు గాయాలు కాగా.. చికిత్స పొందుతూ ఒకరు మృతిచెందగా.. మరొకరి పరిస్థితి విషయంగా ఉందని జడ్చర్ల సీఐ కమలాకర్ తెలిపారు. సీఐ కథనం ప్రకారం.. కొత్తూర్ మండలం పాలుమాకులకు చెందిన యువకులు సంజయ్(19), సిద్ధార్థ శనివారం స్వగ్రామం నుంచి పనినిమిత్తం జడ్చర్లకు బైక్‌పై వచ్చారు. పని ముగించుకొని స్వగ్రామానికి వెళ్తుండగా జడ్చర్ల మండలం గొల్లపల్లి శివారులోని లలితాంబికా తపోవనం వద్ద 44వ జాతీయ రహదారిపై బైక్‌పై వేగంగా వెళ్తూ అదుపు తప్పి కిందపడ్డారు. స్థానికులు గుర్తించి క్షతగాత్రులను మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానకు తరలించారు. అప్పటికే వారిద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ఉస్మానియాకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ సంజయ్ మృతిచెందగా.. సిద్ధార్థ పరిస్థితి విషయమంగా ఉన్నది. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బాలానగర్, మే 24: మండల కేంద్రం శివారులోని దంతూర్ స్టేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పరమేశ్‌కుమార్(30) అనే వ్యక్తి మృతిచెందాడు. బాలానగర్ ఎస్సై లెనిన్ కథనం ప్రకారం.. కూకట్‌పల్లి నుంచి శ్రీశైలానికి వెళ్తున్న ఓ కారు బాలానగర్ మండల కేంద్రం శివారులోని దంతూర్ స్టేజీ సమీపంలో ముందు వెళ్తున్న గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ పరమేశ్‌కుమార్, రేణుక, జయంద్రర తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు గుర్తించి అంబులెన్స్‌లో క్షతగాత్రులను అమీర్‌పేటలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ పరమేశ్‌కుమార్ మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

డీసీఎం ఢీకొని గుర్తుతెలియని మహిళ..

బాలానగర్, మే 24: జాతీయ రహదారిపై బాలానగర్ మండల కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి అనంతరం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ గుర్తు తెలియని మహిళ (37) మృత్యువాత పడింది. ఎస్సై లెనిన్ కథనం ప్రకారం.. రాత్రి 12గంటల ప్రాంతంలో స్థానిక సంత బజారు సమీపంలో హఠాత్తుగా రోడ్డు దాటుతున్న మహిళను జడ్చర్ల వైపు వెళ్తున్న డీసీఎం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతిచెందింది. శనివారం బాలానగర్ పంచాయతీ కార్యదర్శి జగన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నిలిచిన లారీని ఢీకొని యువకుడు..

ధన్వాడ, మే 24 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి మండలంలోని ఎంనోనిపల్లిలో చోటు చేసుకున్నది. ఎస్సై రాజశేఖర్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.. మండలంలోని జక్లేర్‌కు చెందిన కొంకలిరాజు(26) అజాక్స్ డ్రైవర్‌గా చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి ఎంనోనిపల్లి నుంచి పస్పులకు బైక్‌పై వస్తూ ఓవర్‌లోడ్‌తో నిర్లక్ష్యంగా రోడ్డుపై ఆగి ఉన్న లారీని బైక్ ఢీకొట్టడంతో రాజకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ రాజు మృతి చెందాడు. మృతుడిభార్య గర్భిణిగా ఉందన్నారు. రాజుమృతితో స్వగ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

జడ్చర్లలో తిరంగా ర్యాలీ

జడ్చర్లలో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జడ్చర్లటౌన్, మే 24: ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత సైన్యానికి అభినందనలు తెలియజేస్తూ జడ్చర్లలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం తిరంగా ర్యాలీ తీశారు. రిటైర్డ్ సైనికులు, వివిధ పార్టీలు, సంఘా